04-10-2021 ఉదయము : మురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనము

" మధురమైన పిల్లలూ -తండ్రిని స్మృతి చేసేందుకు భిన్న - భిన్న యుక్తులు రచించండి. పురుషార్థము చేసి చార్టును ఉంచుకోండి, అలసిపోకండి. తుఫాన్లలోస్థిరంగా ఉండండి "

ప్రశ్న :- పిల్లలు తమ ఏ అనుభవాన్ని పరస్పరంలో ఒకరికొకరు వినిపించుకోవాలి ?

జవాబు :- మేము బాబాను ఎంత సమయం, ఎలా స్మృతి చేస్తాము, భోజనం చేసే సమయంలో బాబా స్మృతి ఉంటుందా? లేక అనేక రకాలైన ఆలోచనలు వస్తాయా! అని పరస్పరం వారి అనుభవాలను వినిపించుకోవాలి. బాబా అంటారు-పిల్లలారా, ప్రయత్నించి చూడండి. భోజనం చేసే సమయంలో ఒక్క తండ్రి తప్ప ఇంకేదీ గుర్తుకు రావడం లేదు కదా అని పరిశీలించుకోండి. ఆ తర్వాత పరస్పరం ఒకరికొకరు అనుభవాలను వినిపించండి. 2. ఏదైనా బాధాకరమైన దృశ్యాన్ని చూచినప్పుడు మా స్థితి ఎలా ఉండినది? ఈ అనుభవాన్ని కూడా ఒకరికొకరు వినిపించుకోవాలి.

పాట :- ప్రపంచములోని వారు లక్ష చేసినా....(లాఖ్ జమానే వాలా....)

ఓంశాంతి. మధురాతి మధురమైన పిల్లలు అనంతమైన వారసత్వమునిచ్చే ఆ అనంతమైన తండ్రిని ఎలా మర్చిపోతారు. వారిని అర్ధకల్పము నుండి స్మృతి చేస్తున్నారు. మనుష్యులను భగవంతుడని ఎప్పుడూ అనరని మీకు అర్థం చేయించబడింది. ఇప్పుడు మీకు అనంతమైన తండ్రి లభించారు. వారి స్మృతిలోనేచమత్కారముంది.పతితపావనులైన తండ్రిని ఎంత స్మృతి చేస్తారో అంత పావనంగా అవుతారు. ఎప్పటివరకైతే అంత్యము రాదో, అంతవరకు మీరు స్వయాన్ని పావనమైన వారిగా పిలిపించుకోలేరు. సంపూర్ణ పావనంగా అయినప్పుడు ఈ శరీరాన్ని వదిలి సంపూర్ణ పవిత్ర శరీరాన్ని తీసుకుంటారు.సత్యయుగంలో కొత్త శరీరం లభించినప్పుడు సంపూర్ణులని అంటారు. తర్వత రావణుడు సమాప్తమైపోతాడు. సత్యయుగంలో రావణుని బొమ్మను తయారుచేయరు. కనుక పిల్లలైన మీకు నడుస్తూ, తిరుగుతూ, కూర్చుంటూ, లేస్తూ ఈ విషయాలు బుద్ధిలో ఉండాలి. ఇప్పుడు మేము 84 జన్మల చక్రాన్ని పూర్తి చేశాము. మళ్లీ కొత్త చక్రము ప్రారంభమౌతుంది. అది కొత్త ప్రపంచం, కొత్త భారతదేశం, కొత్త ఢిల్లీ. మొదట యమునా నదీ తీరం ఉంటుందని అక్కడ దైవీ రాజ్యము(ఫరిస్తాన్) స్థాపన అవ్వనున్నదని పిల్లలకు తెలుసు. మొట్టమొదట తండ్రిని స్మృతి చేయమని పిల్లలకు చాలా బాగా అర్థం చేయించ బడ్తుంది. భగవంతుడైన తండ్రి చదివిస్తున్నారు. వారే తండ్రి, టీచరు, సద్గురువు అయ్యారు. ఇది బాగా గుర్తుంచుకోండి. మీరు బాజోలి(పల్టీలాట) ఆట ఆడతారని కూడా తండ్రి అర్థం చేయించారు. వర్ణాల చిత్రము కూడా చాలా అవసరం. అన్నింటికంటే పైన శివబాబా తర్వాత శిఖ అయిన బ్రాహ్మణులు. ఇది అందరికీ అర్థం చేయించమని బాబా

తెలియజేస్తారు. మనము 84 జన్మల బాజోలిని(పల్టీలాట) ఆడతామని బుద్ధిలో ఉంచుకోవాలి. ఇప్పుడిది సంగమ సమయం. తండ్రి ఎక్కువ సమయం ఉండరు. అయినా 100 సంవత్సరాలు పడ్తుంది. అల్లకల్లోలమంతా సమాప్తమై మళ్ళీ రాజ్యము ప్రారంభమౌతుంది. మహాభారత యుద్ధము ఇదే. అందులో అనేక ధర్మాల వినాశనం ఒక్క ఆది సనాతన దేవీ దేవతా ధర్మము స్థాపన జరుగుతుంది. మీ గారడీ విద్య అద్భుతమైనది. ఫకీర్లు ఈ గారడి విద్యను ప్రదర్శిస్తూ తీర్థ స్థానాలకు వెళ్తారని మీకు తెలుసు. మనుష్యులకు శ్రద్ధ ఉంటుంది కదా.కనుక వారికి ఏదో కొంత ధనము ఇస్తారు. దానితో వారి పోషణ జరుగుతూ ఉంటుంది. ఎందుకంటే అటువంటి మనుష్యులు తమతో ఏం తీసుకెళ్తారు? బాబాకు ఈ అన్ని విషయాలలో అనుభవముంది. తండ్రి అనుభవీ రథాన్ని తీసుకున్నారు. ఇతను గురువులను కూడా ఆశ్రయించాడు. చాలా చూశారు కూడా. తీర్థ యాత్రలు కూడా చేశారు. ఇప్పుడు బాబా అంటారు - ఈ బాజోలి ఆటనైతే స్మృతి చేసుకోగలరు కదా. ఇప్పుడు మనము బ్రాహ్మణులము తర్వాత దేవతలు, క్షత్రియులుగా అవుతాము. ఇది పూర్తిగా భారతదేశ విషయమేనని తండ్రి అర్థం చేయించారు. ఇతర ధర్మాలన్నీ ఉపకథల వంటివి. తండ్రి మనకు మాత్రమే మన 84 జన్మల కథను అర్థం చేయించారు. ఎవరు బుద్ధివంతులై ఉంటారో, వారులెక్కాచారముతో అర్థము చేసుకోగలరు. ఇస్లాం మతస్తులు వచ్చి సరాసరి(అందాజుగా) ఎన్ని జన్మలు తీసుకుంటారు. ఖచ్ఛితమైన లెక్క అవసరం లేదు. ఈ విషయాల గురించి ఆలోచించే మాటేమీ లేదు. మేము తండ్రిని స్మృతి చేస్తూ ఉండాలనే చింత అన్నిటికంటే చాలా ఎక్కువగా ఉండాలి. 'ఒక్కరినే స్మృతి చేయాలి' అను ఒకే ఒక్క చింత ఉండాలి. క్షణ-క్షణం మాయ ఇతర చింతలలోకి తీసుకెళ్తూ ఉంటుంది. ఇందులో మాయ అనేక చింతలలో పడేస్తుంది. అయినా పిల్లలు స్మృతి చేస్తూనే చేయాలి. ఇప్పుడు మీరు ఇంటికి వెళ్లాలి. మధురమైన ఇల్లు ఎవ్వరికీ గుర్తు రాదు. శాంతిదేవ అని పిలుస్తూ ఉంటారు కూడా. మాకు శాంతినివ్వండని భగవంతుని వేడుకుంటారు.

ఈ పాత ప్రపంచం సమాప్తమవ్వనున్నదని ఇప్పుడు మీకు తెలుసు. ఇది కూడా మీ బుద్ధిలో ఉంది. ఇతర మనుష్యులు గాఢాంధకారంలో ఉన్నారు. శాంతి సత్యయుగంలోనే ఉంటుంది. అక్కడ ఒకే ధర్మము, ఒకే భాష, ఆచార-పద్ధతులు కూడా ఒకే విధంగా ఉంటాయి. అక్కడ ఉన్నదే శాంతి రాజ్యము. ద్వైతము మాటే లేదు. అక్కడ ఒకే సతోప్రధానమైన రాజ్యముంటుంది. యుద్ధాలు జరిగేందుకు రావణరాజ్యమే ఉండదు కనుక పిల్లలలో సంతోష స్థాయి పెరగాలి. అతీంద్రియ సుఖాన్ని గోప-గోపికలను అడగండని శాస్త్రాలలో గాయనముంది. గోప-గోపికలు మీరే కదా. మీరు సన్ముఖంలో కూర్చుని ఉన్నారు. బాబా మాకు తండ్రి, టీచరు, గురువు కూడా అయ్యారని

స్మృతి ఉండేవారు మీలో కూడా నెంబరువారుగా ఉన్నారు. ఇది అద్భుతం కదా. బాబా మన జీవితమంతా జతలో ఉంటారు, దత్తు తీసుకున్నారు, చదువు కూడా ప్రారంభించారు. ఇది స్మృతి ఉన్నా చాలా సంతోషముంటుంది. అయితే మాయ ఇది కూడా మరపింపజేస్తుంది. మనుష్యులకు ఇది కూడా అర్థం చేయించవలసి ఉంటుంది. కొద్ది సమయమే మిగిలి ఉందని చెప్తారే, దీనికి ఋజువు ఏమిటి? అని మనుష్యులు అడుగుతారు. ఇందులో భగవానువాచ అని వ్రాయబడి ఉంది చూడండి అని చెప్పండి. యజ్ఞము కూడా రచింప బడింది. ఇది జ్ఞాన-యజ్ఞము. కృష్ణుడు యజ్ఞమును రచించలేడు.




బ్రాహ్మణులైన మనము ఈ అనంతమైన యజ్ఞానికి చెందినవారమని పిల్లల బుద్ధిలో ఉండాలి. తండ్రి మనలను నిమిత్తంగా చేశారు. ఎప్పుడైతే మీరు జ్ఞాన-యోగాలను బాగా ధారణ చేస్తారో, ఆత్మ సంపూర్ణమవుతుందో అప్పుడు ఈ విశ్వానికి(ఎండిపోయిన వెదురు అడవికి) అగ్ని అంటుకుంటుంది. ఇది అనంతమైన కర్మ క్షేత్రము. ఇక్కడకు అందరూ వచ్చి ఆట ఆడతారని మనుష్యులకే తెలుస్తుంది కదా. ఇది తయారై, తయారవుతూ ఉన్న డ్రామా అని..... మీకు తెలుసు. తండ్రి చెప్తున్నారు - ఏదైనా జరగకూడనిది జరిగితే దానిని గురించి చింత చేయబడుతుంది. కానీ ఏదైతే జరిగిందో అది డ్రామాలో ఉంది కనుక దానిని గురించి ఎందుకు చింతించాలి! మనము డ్రామాను చూస్తాము. డ్రామాలో ఎప్పుడైనా, ఏదైనా బాధ కలిగించే దృశ్యాలున్నప్పుడు వాటిని చూసి మనుష్యులు ఏడుస్తారు. అది అసత్యమైన డ్రామా. ఇది సత్యమైన డ్రామా. 'సత్యము, సత్యము' అని అంటూ ఉంటారు.

కానీ మీకు దు:ఖముతో కన్నీరు రాకూడదు. సాక్షిగా ఉండి చూస్తూ ఉండాలి. ఇది డ్రామా అని మీకు తెలుసు. ఇందులో ఏడ్చే అవసరమేముంది. గతం గత: (జరిగినదేదో జరిగిపోయింది). ఎప్పుడూ విచారించను కూడా విచారించకూడదు. మీరు ముందుకు వెళ్తూ తండ్రిని స్మృతి చేస్తూ ఉండండి, అందరికీ మార్గాన్ని చూపిస్తూ ఉండండి. తండ్రి సలహానిస్తూ ఉంటారు. త్రిమూర్తి చిత్రాలు మీ వద్ద చాలా ఉన్నాయి. అందులో వారు శివబాబా, ఇది వారసత్వం అని స్పష్టంగా వ్రాయబడి ఉంది. పిల్లలైన మీకు ఈ చిత్రాలు చూడడం ద్వారా చాలా సంతోషం కలగాలి. తండ్రి నుండి మనకు విష్ణుపురము వారసత్వంగా లభిస్తుంది. ఇప్పుడు పాత ప్రపంచం సమాప్తమవ్వనున్నది. ఈ చిత్రాలను దగ్గరుంచుకోండి, చాలు. ఇందులో ఖర్చేమీ లేదు. వృక్షము చిత్రం కూడా చాలా బాగుంది. రోజూ ఉదయమే లేచి విచార సాగర మథనం చేయండి. మీకు మీరే టీచర్లై చదువుకోండి. అందరికీ వివేకముంది కదా. చిత్రాలు మీ ఇంటిలో ఉంచుకోండి. ప్రతి చిత్రంలో ఫస్ట్‌క్లాస్ అయిన జ్ఞానముంది. వినాశనమౌతుందని అంటారు మరి మీకు బాబా పై ప్రీతి ఉంది కదా. శివబాబా మధ్యవర్తి అయ్యి మన నిశ్చితార్థం చేయిస్తారు. ఇప్పుడు సద్గురువు మధ్యవర్తి రూపంలో లభించారు. అర్థం చేసుకుని, అర్థం చేయించేందుకు ఎంతో మంచి మంచి విషయాలు లభించాయి. అయినా మాయ ఆడంబరం చాలా ఉంది. 100 సంవత్సరాల క్రితము ఈ కరెంటు, గ్యాస్ మొదలైనవి ఉండేవి కావు. మొదట వైస్‌రాయ్ మొదలైనవారు నాలుగు గుర్రాల, 8 గుర్రాల బండిలో వచ్చేవారు. మొదట ధనవంతులు రైలులో ఎక్కేవారు. ఇప్పుడు విమానాలు మొదలైనవి కూడా వచ్చాయి. మొదట ఇవేవీ ఉండేవి కావు. 100 సంవత్సరాల లోపే ఎలా తయారయ్యిందో చూడండి. ఇదే స్వర్గమని మనుష్యులు భావిస్తారు. స్వర్గము స్వర్గమేనని ఇప్పుడు మీకు తెలుసు. ఇవన్నీ విలువలేని వస్తువులు. దీనిని కృత్రిమమైన వైభవమని అంటారు. పిల్లలైన మీకు తండ్రిని స్మృతి చేయాలనే చింత ఒక్కటే ఉండాలి. ఇందులోనే మాయ విఘ్నాలు వేస్తుంది. బాబా తన ఉదాహరణను కూడా తెలిపిస్తారు - భోంచేయునప్పుడు స్మృతిలో ఉండి తినాలని చాలా ప్రయత్నిస్తాను కానీ మర్చిపోతాను.కనుక పిల్లలకు ఇంకా ఎక్కువ శ్రమ ఉంటుందని భావిస్తాను. మంచిది. పిల్లలారా, మీరు కూడా ప్రయత్నించి చూడండి. తండ్రి స్మృతిలో ఉండి చూపించండి. పూర్తి సమయం స్మృతి ఉంటుందేమో చూడండి. తర్వాత మీ అనుభవం వినిపించాలి. 'బాబా, పూర్తి సమయమంతా స్మృతి నిలవడం లేదు, అనేక రకాలైన విషయాలు గుర్తొస్తూ ఉంటాయి' అని పిల్లలంటారు. బాబా స్వయంగా తన అనుభవాన్ని తెలియజేస్తారు. తండ్రి ఎవరిలో ప్రవేశించారో అతను కూడా పురుషార్థే. ఇతని పై చాలా జంజాటాలున్నాయి (బాధ్యతలున్నాయి). పెద్దగా ఉండడం అనగా ఎక్కువగా దు:ఖము పొందడం. ఎన్నో

సమాచారాలు వస్తాయి. వికారాల కారణంగా పిల్లలను ఎంతగానో కొడ్తారు, ఇంటి నుండి తరిమేస్తారు. మేము ఈశ్వరుని శరణులోకి వచ్చామని పిల్లలంటారు. ఎన్ని విఘ్నాలు వస్తాయి! ఎవ్వరి వద్దా శాంతి లేదు. పిల్లలైన మీకు గౌరవముంది. ఇప్పుడు పురుషార్థం చేసి శ్రీమతమునననుసరించి శాంతిగా ఉంటారు. ఈ బాబా ఇక్కడ కూడా పరస్పరంలో చాలా ఐకమత్యంతో ఉండే కొన్ని ఇళ్లను చూశారు. అందరూ పెద్దల ఆజ్ఞానుసారం నడుస్తారు. మా వద్ద స్వర్గమే ఉందని అంటారు.




ఇప్పుడు తండ్రి మిమ్ములను స్వర్గానికి తీసుకెళ్తారు. అక్కడ అన్ని రకాలైన సుఖముంటుంది. దేవతల 36 రకాల భోజనానికి మహిమ ఉంది. ఇప్పుడు మీరు తండ్రి నుండి స్వర్గ వారసత్వాన్ని తీసుకుంటున్నారు. అక్కడ చాలా రుచికరమైన, వైభవమైన భోజనాలు తింటూ పవిత్రంగా ఉంటారు. ఇప్పుడు మీరు ఆ ప్రపంచానికి అధికారులుగా అవుతారు. రాజా-రాణులకు, ప్రజలకు వ్యత్యాసముంటుంది కదా. ఇంతకుముందు రాజులు చాలా ఆడంబరంగా ఉండేవారు. వీరు రావణ రాజ్యంలో ఉన్న పతితులు. మరి సత్యయుగంలో ఎలా ఉంటారో ఆలోచించండి. మీ ముందు లక్ష్మీనారాయణుల చిత్రముంది. కృష్ణుని గురించి అసత్య విషయాలను వ్రాసి అపకీర్తి పాలు చేశారు. అసత్యమంటే పూర్తి అసత్యము, అంశ మాత్రం కూడా సత్యము లేదు. మనము స్వర్గానికి యజమానులుగా ఉండేవారము తర్వాత 84 జన్మలు తీసుకొని పూర్తిగా శూద్ర బుద్ధి గలవారిగా అయ్యామని మీకు తెలుసు. ఎలాంటి పరిస్థితి వచ్చింది. ఇప్పుడు మళ్ళీ పురుషార్థం చేసి ఎలా అవుతున్నారు? మీరేమవుతారు అని బాబా కూడా అడుగుతారు కదా. అప్పుడు అందరూ మేము సూర్య వంశీయులుగా అవుతామని చేతులెత్తుతారు. మేము మాతా-పితలను పూర్తిగా అనుసరిస్తాము, తక్కువ పురుషార్థం చేయమని

అంటారు. శ్రమంతా స్మృతి చేయడంలోనూ, మీ సమానంగా చేయడంలోనూ ఉంది కనుక ఎంత వీలైతే అంత సర్వీసు చేయడం నేర్చుకోండి. చాలా సహజం. వీరు శివబాబా, ఇది విష్ణుపురి. అక్కడ లక్ష్మీనారాయణుల రాజ్యము ఉంటుంది. ఇతను చాలా అనుభవం గలవాడు. మెట్ల చిత్రం చూపించి మీరు అర్థం చేయించవచ్చు.

మీకు ఈ వృక్షము, సృష్టి చక్రము చూచిన వెంటనే, పూర్తి జ్ఞానమంతా బుద్ధిలోకి వచ్చేయాలి. ఈ లక్ష్మీనారాయణుల రాజధాని ఏమయ్యింది! ఎక్కడకు పోయింది! ఎవరు యుద్ధము చేశారు? ఎవరు ఓడించారు? ఇప్పుడు ఆ రాజ్యమే లేదు. ఈ ఈశ్వరీయ విషయాల గురించి ఏ మాత్రము తెలియదు. పిల్లలైన మీకు ఈ సాక్షాత్కారాలు కూడా జరిగాయి. గుహలలోకి, గనులలోకి వెళ్ళి బంగారు, వజ్రాలు మొదలైనవి ఎలా తెస్తారో కూడా సాక్షాత్కారంలో చూచారు. అక్కడ ఈ సైన్స్ మీ సుఖము కొరకు ఉంటుంది. ఇక్కడ సైన్స్ దుఃఖము కొరకు ఉంటుంది. అక్కడ విమానాలు కూడా ఫుల్ ప్రూఫ్‌గా (పూర్తి సురక్షితంగా) ఉంటాయి. పిల్లలు ప్రారంభంలో ఇవన్నీ సాక్షాత్కారంలో చూశారు. చివర్లో కూడా మీకు చాలా సాక్షాత్కారాలవుతాయి. దొంగలు దోచుకునేందుకు వస్తారు, మీ శక్తి రూపాన్ని చూసి పారిపోతారు. ఇవన్నీ మీరు సాక్షాత్కారంలో చూశారు. ఇవన్నీ చివర్లో జరిగే విషయాలు.  దొంగలు దోచుకునేందుకు వస్తారు కానీ మీరు తండ్రి స్మృతిలో ఉంటే వారు వెంటనే పారిపోతారు.

ఇప్పుడు తండ్రి చెప్తున్నారు - పిల్లలారా, పురుషార్థం బాగా చేయండి. ముఖ్యమైన విషయం పవిత్రత. ఈ ఒక్క జన్మలో పవిత్రంగా ఉండాలి. మృత్యువు సమీపంలో ఉంది. చాలా కఠినమైన ప్రాకృతిక ఆపదలు వస్తాయి. అందులో అందరూ సమాప్తమైపోతారు. శివబాబా ఇతని ద్వారా అర్థం చేయిస్తారు. ఇతని ఆత్మ కూడా వింటుంది. ఈ బాబా అన్నీ అర్థం చేయిస్తారు. శివబాబాకు అనుభవం లేదు. మాయా తుఫాన్లు ఎలా వస్తాయో పిల్లలకు అనుభవమవుతుంది. మొదటి నంబరులో ఇతను ఉన్నాడు కనుక ఇతనికి అన్నీ అనుభవమవుతాయి. ఇందులో భయపడరాదు. నిశ్చలంగా ఉండాలి. తండ్రి స్మృతిలో ఉండడం ద్వారానే శక్తి వస్తుంది. కొందరు పిల్లలు చార్టు వ్రాస్తారు తర్వాత నడుస్తూ నడుస్తూ నిలిపేస్తారు. అలసిపోయారని బాబా భావిస్తారు. ఎవరి నుండి ఇంత గొప్ప వారసత్వం లభిస్తుందో అలాంటి పారలౌకిక తండ్రికి ఎప్పుడూ జాబులు కూడా వ్రాయరు. స్మృతి కూడా చేయరు. అలాంటి తండ్రిని ఎంత స్మృతి చేయాలి! శివబాబా, మేము మిమ్ములను చాలా స్మృతి చేస్తాము. మీ స్మృతి లేకుండా మేమెలా ఉండగలము! ఏ బాబా నుండి విశ్వ సామ్రాజ్యం లభిస్తుందో, అలాంటి తండ్రిని ఎలా మర్చిపోతాము అని ఒక కార్డు వ్రాశారంటే అది కూడా స్మృతి చేయడమే కదా. లౌకిక తండ్రి కూడా తన పిల్లలకు నూరే

రతన్(కనుపాపల వంటి పిల్లలారా)...... అని జాబు వ్రాస్తారు కదా. స్త్రీ తన పతికి జాబు ఎలా వ్రాస్తుంది! ఇక్కడైతే ఈ రెండు సంబంధాలూ ఉన్నాయి. ఇది కూడా స్మృతిచేసేందుకు ఒక యుక్తి. బాబా ఎంత మధురమైనవారు! మన నుండి ఏం ఆశిస్తున్నారు? ఏమీ లేదు. వారు దాత, ఇచ్చేవారు కదా. వారు తీసుకునేవారు కాదు. మధురమైన పిల్లలారా, భారతదేశాన్ని సుగంధభరితమైన తోటగా చేసి వెళ్లేందుకే నేనువచ్చానని తండ్రి చెప్తున్నారు. మంచిది.

మధురాతి మధురమైన అపురూపమైన పిల్లలకు మాత - పిత, బాప్‌దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్‌మార్నింగ్ ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము :-

1. సూర్య వంశీయులుగా అయ్యేందుకు తల్లిదండ్రులను పూర్తిగా అనుసరించాలి. స్మృతిలో ఉండేందుకు మరియు మీ సమానంగా తయారు చేసేందుకు శ్రమ పడాలి.
2. పురుషార్థం చేసి శ్రీమతమును అనుసరిస్తూ శాంతిగా ఉండాలి, పెద్దల ఆజ్ఞను గౌరవించాలి.

వరదానము :- " స్వయాన్ని సేవాధారిగా భావించి వంగుతూ అందరినీ వంగునట్లు చేసే నిమిత్తం మరియు నమ్రచిత్ భవ "

ఎవరైతే తమ ప్రతి సంకల్పం లేక ప్రతి కర్మను తండ్రి ముందు అర్పణ చేస్తారో వారిని నిమిత్తులని అంటారు. నిమిత్తంగా అవ్వడమంటే అర్పణమవ్వడం. నమ్రచిత్తులంటే వంగే వారు(తల వంచేవారు), సంస్కారాలలో, సంకల్పాలలో ఎంతగా వంగుతారో అంతవిశ్వము మీ ముందు వంగుతుంది. వంగడం అనగా వంగునట్లు చేయడం ఇతరులు కూడా నా ముందు కొంత వంగాలి(తల వంచాలి) అనే సంకల్పం కూడా ఉండరాదు. సత్యమైన సేవా ధారులంటే సదా వంగేవారు. ఎప్పుడూ తమ అహంకారాన్ని(దర్పాన్ని) చూపించరు.

స్లోగన్ :- " ఇప్పుడు సమస్యా స్వరూపంగా అవ్వక సమాధాన స్వరూపంగా అవ్వండి "

-: ఓంశాంతి :-